క్లుప్తంగా

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నల్లగొండ టూటౌన్ : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఏఓ మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ పూర్తి చేయాలని, రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజాల రామచంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ బండు వెంకటేశ్వర్లు, బి.కనకయ్య, బుర్ర శేఖర్, బండమీది వెంకన్న, బొడ్డు వెంకటేశ్వర్లు, అల్వాల నరసింహ, బండమీది యాదయ్య, వెంకట్‌రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహిస్తున్నందున గురువారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీ వేణుగోపాలచారి ఒక ప్రకటనలో తెలిపారు. రాక్‌హిల్స్ కాలనీ, ఎస్‌ఎల్‌బీసీ, కతాల్‌గూడ, గోకుల్‌నగర్, జెల్ ఫంక్షన్ హాల్ ఏరియా, గంధంవారిగూడెం, గుండగోని మైసయ్య ఫంక్షన్ హాల్ ఏరియా, భాగ్యనగర్ కాలనీ, తెలంగాణ కాలనీ, సాగర్ రోడ్డు, మునుగోడు ఎక్స్‌రోడ్, సూర్యవంశి కాలనీ, 1, 2, వెంకటరమణ కాలనీ, అసద్‌నగర్, నేషనల్ ఫంక్షన్ హాల్, డీవీకే రోడ్, చైతన్యపురి కాలనీ, మేళ్లదుప్పలపల్లి రోడ్, లూయిజ్‌నగర్, గణేశ్‌నగర్, అప్పాజీపేట, పీడీ పల్లి, రాములబండ, మామిళ్లగూడెం, కొత్తపల్లి, దొరె పల్లి, శ్రీ రామానంద తీర్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు 11 కేవీ విద్యుత్ లైన్‌కు తాకుతున్నందున వాటిని తొలగించేందుకు గురువారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఏఈ సాయిగణేశ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గుండెపోటుతో ఉపాధిహామీ ఈసీ మృతి

చండూరు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న రాజ్‌కుమార్ బుధవారం గుండెపోటుతో నల్లగొండలో మృతిచెందారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ చిత్రపటానికి చండూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ యాదగిరి, ఉపాధిహామీ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీజేపీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులు తీసుకుంటున్న బీజేపీ నాయకులు

చండూరు : ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం నెర్మట గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకుడు నరేందర్, మహేందర్, శ్రీపాల్ రెడ్డి, శంకర్, వెంకన్న, నాగరాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వర్‌రావుకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్‌రావు వర్ధంతిని బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, తీర్పారి వెంకన్న, రామచంద్రం, బంటు వెంకటేశ్వర్లు, రమేష్, లెనిన్, ముత్యాలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు

నకిరేకల్ : పట్టణంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో ఏప్రిల్ మాసంలో జన్మదినం జరుపుకుంటున్న రిటైర్డు ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన్మదినం జరుపుకున్న వారిలో వంటల రామలింగం, శంకర్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, కోట నాగభూషణం, ఆరెడ్డి నర్సింహారెడ్డి, పోతుల వెంకటనారాయణ, కృష్ణమూర్తి, రాములు, లక్ష్మీ ఉన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు కందాల పాపిరెడ్డి, వీరమల్ల రవీందర్, కందుల సోమయ్య, శివకోటి ఆంజనేయులు, చిక్కు రవీందర్, కప్పల అంజయ్య, పోలీస్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు

- నిర్మించిన ఏడాదికే ధ్వంసం
- వీధుల మధ్యలో నుంచి పారుతున్న మురుగు
- ఇబ్బందులు పడుతున్న వెలిమినేడు వాసులు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామంలోని కొన్ని వార్డుల్లో డ్రెయినేజీలు ధ్వంసం కాగా, మరికొన్ని వార్డులో మురుగు కాల్వల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు ప్రారంభించలేదు.

ధ్వంసమైన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ..

గ్రామంలోని మూడో వార్డులో ఏడాది క్రితం వేలాది రూపాయలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. దీంతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఎక్కడికక్కడే పగిలిపోయింది. అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లాల్సిన ఇళ్లలోని మురుగు ఆ వార్డులోని వీధుల మధ్యలో నుంచి పారుతోంది. మురికి నీరంతా వీధుల్లో ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలకు మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని ఆ వార్డు ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.



డ్రెయినేజీలో నిలిచిన మురుగు

రాచకాల్వ మురుగు కాల్వగా మారి..

గ్రామంలోని సింగిల్ విండో కార్యాలయం ఎదురుగా రాచకాల్వ ద్వారా ఆ గ్రామం పైనుంచి వచ్చే వర్షపు నీరు గ్రామ శివారులోని చెరువులోకి చేరుకునేది. అయితే పైనుంచి వచ్చే జాలు నీటికి అడ్డుగా పలు నిర్మాణాలు చేపట్టడంతో రాచకాల్వ కాస్త మురుగు నీటి కాల్వగా మారింది. దీంతో ఈ కాల్వలో మురుగు పెరుకుపోతోంది. 2019లో ఈ రాచకాల్వపై డ్రెయినేజీ నిర్మాణానికి జీపీ జనరల్ ఫండ్ రూ.30 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. కానీ నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగు కాల్వల నిర్మాణాలు చేపట్టి తమ ఇబ్బందులు తొలగించాలని వెలిమినేడు గ్రామస్తులు కోరుతున్నారు.



ధ్వంసమైన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ

ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామంలోని మూడో వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టలేదు. నిర్మాణం చేపట్టిన ఏడాదికే డ్రెయినేజీ ధ్వంసమయింది. ఇళ్లలోంచి అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లాల్సిన మురుగునీరు వీధుల మధ్యలోనుంచి వెళుతోంది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. డ్రెయినేజీకి మరమ్మతులు చేపట్టి మురుగునీటి సమస్యను పరిష్కరించాలి.

– చిర్రగోని నర్సింహ, వెలిమినేడు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

రామగిరి(నల్లగొండ): పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.స్వరూపరాణి అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ మండలంలోని ముషంపల్లి, ఖాజీరామారం, దండెంపల్లి, కొత్తపల్లి, అన్నారెడ్డిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పూలమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ అనురాధ కోరారు. చందుపట్ల, నోముల గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, సునిత, భవాని, అంగన్‌వాడీ సిబ్బంది నాగమణి, సూర్యకళ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్‌పై సమీక్ష సమావేశం

కనగల్ : మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించనున్న పోషణ్ అభియాన్ కార్యక్రమంపై బుధవారం ఎంపీడీఓ జయరాం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాడు. కార్యక్రమంలో ఎంఈఓ పద్మ, ఐసీడీఎస్ సీడీపీఓ హరిత, ఏపీఎం సంకు హరి ఏపీఓ సుధాకర్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శ్రీలత, మంజుల పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ): అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



నకిరేకల్ : చందుపట్లలో పోషణ్ అభియాన్ ర్యాలీ

చండూరు : పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం దోనిపాముల, నెర్మటలోని చింతల బావి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ చిన్నారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నెర్మట యూపీఎస్ హెచ్‌ఎం మధుమోహన్, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర తగ్గించాలని ఆందోళన



నకిరేకల్ : నల్లబ్యానర్‌తో నిరసన తెలుపుతున్న నాయకులు



నల్లగొండ టూటౌన్ : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

నల్లగొండ టూటౌన్ : వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.50, పెట్రోల్, డీజిల్‌పై రెండు రూపాయల ట్యాక్స్ పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచిందన్నారు. పెంచిన చమురు ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పబ్బు వీరస్వామి, గురిజ రామచంద్రం, తీర్పారి వెంకన్న, బంటు వెంకటేశ్వర్లు, గాదపాక రమేష్, లెనిన్, ముండ్ల ముత్యాలు, మదార్, యూసుఫ్, సుజాత, కౌసల్య, విజయ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నకిరేకల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నల్ల బ్యానర్‌తో నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, చెన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిర, వంటెపాక కృష్ణ, సాకుంట్ల నర్సింహ, ఎర్కలి అంజయ్య, పాలడుగు పరమేష్, బండమీది యల్లయ్య, తాజేశ్వర్, శశికళ, బుచ్చిరాములు, వెంకటయ్య, ఆదిమల్ల శ్రీను, సుధీర్, బాలస్వామి, వెంకటయ్య, జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : ప్రధాని దిష్టిబొమ్మతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

సీపీఐ ఆధ్వర్యంలో..

మునుగోడు: గ్యాస్ సిలిండర్ ధర, పెట్రోల్, డీజిల్, ఎక్సైజ్ టాక్స్‌లను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ నాయకులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, సహాయ కార్యదర్శి ఎం.పాండు, దుబ్బ వెంకన్న, కురుమర్తి ముత్తయ్య, బండారి శంకర్, బెల్లం శివయ్య, ఈదులకంటి కైలాస్‌గౌడ్, కాగితం వెంకన్న, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి జైలు శిక్ష

రామగిరి(నల్లగొండ), మునుగోడు: కులం పేరుతో దూషించిన వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ నల్లగొండ ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి ఎన్.రోజారమణి బుధవారం తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన దోమల మల్లయ్య మునుగోడు మండలం పలివెల గ్రామానికి చెందిన వరికుప్పల నర్సింహ వద్ద 7 ఎకరాల భూమి కొనుగోలు చేసి హద్దులు ఏర్పాటు చేసుకుని పంట సాగు చేస్తున్నాడు. కాగా నర్సింహ సమీప బంధువులు అయిన వరికుప్పల వెంకయ్య, వరికుప్పల నర్సింహ.. తమకు తెలియకుండా తమ బంధువు వద్ద భూమిని ఎలా కొనుగోలు చేస్తావని కులం పేరుతో మల్లయ్యను దూషించి బెదిరించారు. దీంతో 2019లో మునుగోడు పోలీసు స్టేషన్‌లో దోమల మల్లయ్య ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులకు కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.అఖిల వాదనలతో ఏకీభవించిన ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి ఎన్.రోజారమణి.. నర్సింహకు 6 నెలల జైలు శిక్ష, రూ.5000 జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. వరికుప్పల వెంకయ్య మృతి చెందాడు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న సీఐ నాగరాజు

చిట్యాల: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు సూచించారు. మిషన్ ట్రిపుల్ ఆర్ (రోడ్డు సేఫ్టీ, రూల్స్, రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమంలో భాగంగా రహదారులపై ప్రమాదాల నివారణకు వాహనదారులకు బుధవారం చిట్యాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్‌ఐ ఎస్.ధర్మా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ కళాజాతా బృందం సభ్యులు ఆటపాటలతో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు డ్రైవర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

శాలిగౌరారం: మండలంలోని ఎన్జి కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి నిధులు రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రేషన్‌కార్డుల ఇంటింటి సర్వే

చండూరు : మండలంలోని 19 గ్రామ పంచాయతీలతోపాటు చండూరు మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులకు రెవెన్యూ సిబ్బంది గురువారం నుంచి ఇంటింటి సర్వే చేయనున్నారు. సర్వే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మీసేవ ఎస్‌ఎస్‌సి అనే ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. యాప్ పనితీరు, యాప్ ద్వారా ఎలా సర్వే చేయాలి, ఎటువంటి సమాచారాన్ని యాప్‌లో పొందుపరచాలనే విషయాలపై మండల రెవెన్యూ సిబ్బందికి దాదాపు 10 రోజుల క్రితమే శిక్షణ ఇచ్చారు. చండూరు మండలంలో కొత్త రేషన్ కార్డులకు 2400 దరఖాస్తులు, కొత్త వ్యక్తులను చేర్చడం కోసం ప్రజాపాలన ద్వారా 3600 దరఖాస్తులు రాగా మీసేవ కేంద్రాల ద్వారా 240 దరఖాస్తులు వచ్చాయి. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో గట్టుప్పల్ మండలం కాకముందు ఉన్న దరఖాస్తులు కూడా ఉండడంతో వాటిని వేరు చేశారు. గ్రామాల వారీగా సర్వే చేసేందుకు తహసీల్దార్ కార్యాలయం నుంచి 11 మంది సిబ్బందిని ఒక్కో ఊరికి ఒక్కొక్కరికి బాధ్యతలు ఇవ్వనున్నారు. ఒక్కో అధికారి 100 నుంచి 200 దరఖాస్తులు సర్వే చేయాల్సి ఉంది. ప్రజలు అందుబాటులో ఉండే సమయాల్లోనే సర్వే చేపడతారు. సర్వే పూర్తి చేయడానికి ఎటువంటి నిర్ణీత గడువు నిర్ణయించలేదు. యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తితే సర్వే ఇంకా ఆలస్యం జరగవచ్చు. అధికారులు సర్వేతోపాటు కార్యాలయ విధులు కూడా నిర్వహించాల్సి ఉంటుంది. సర్వే పురోగతి, పర్యవేక్షణ బాధ్యతలు తహసీల్దార్ నిర్వర్తించనున్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

- అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్

కనగల్ : మండల వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీరియల్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు ఎగుమతి చేయాలన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీఎం హరిష్, ఏఓ అమరేందర్‌గౌడ్, ఏపీఎం సంకు హరి, సిసి వసంత తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని ఎన్జి కొత్తపల్లి, రామాంజాపురం, భైరవునిబండ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, ఐకేపీ ఏపీఎం రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, ఐకేపీ సీసీలు బాలు, చంద్రయ్య, ఏఈఓ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర, చిన్నతుమ్మలగూడెం, చిప్పలపల్లి, నార్కట్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహసీల్దార్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారి గౌతం, ఏపీఎం శ్రీదేవి, ఆర్ఐ తరుణ్, పీఏసీఎస్ చైర్మన్‌లు కసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, రేగట్టి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బండ సాగర్‌రెడ్డి, దొండ రమేష్, భారత్, సత్తయ్య, అచ్చాలు, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షం, పశుపతి, రాజు, సత్తి, సంపత్ తదితరులు ఉన్నారు.



కనగల్ : ధాన్యం రాశిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

కట్టంగూర్ : మండలంలోని పందెనపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్‌రావు, సీఈఓ బండ మల్లారెడ్డి, ఏఓ గిరిప్రసాద్, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు గుండు పరమేష్, బండారు కృష్ణ, సైదమ్మ, అనిల్‌రెడ్డి, గోదల వెంకట్‌రెడ్డి, ఐతగోని నర్సింహ, శివ ఉన్నారు.



శాలిగౌరారం: ఎన్జి కొత్తపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ శంకర్‌రెడ్డి

మర్రిగూడ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ బక్క శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కొండలు పాల్గొన్నారు.

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నార్కట్‌పల్లి : చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి గీతాంజలి తదితరులు ఉన్నారు.

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్ఫూర్తి ఫౌండేషన చైర్మన్ డాక్టర్ బాసరాజు సురేష్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పైళ్ల శంకర్, జనరల్ సెక్రటరీ కర్నాటి గణేశ్, గుండెబోయిన వెంకన్న యాదవ్, జంజిరాల నరసింహ, పి.సురేష్‌కుమార్, పేరం మల్లేష్, కత్తుల ప్రవీణ్, జిల్లాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఎదురుగా చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆర్డీఓ అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్‌ను ఆర్డీఓ అభినందించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అదేవిధంగా ఉపాధిహామీ పథకం నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, ఎస్‌బీఐ, తెంగాణ గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్లు శ్రీనివాసరావు, జామ్లా నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, ఆర్ఐలు అజారుద్దీన్, రఫీ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ పాల్గొన్నారు.



శాలిగౌరారం: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి

ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు

కట్టంగూర్ : ఎన్‌ఎస్‌యూఐ 55వ ఆవిర్భావ వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ మండల ఇన్‌చార్జ్ శిరిషాల వెంకటస్వామి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కడమంచి చిట్టిబాబు, శివసాయి, మనోజ్, చరణ్‌తేజ, అనిల్, మహేష్ తదితరులు ఉన్నారు.

వివాదాస్పద వెంచర్‌పై విచారణ

మునుగోడు: మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో ఏర్పాటు చేసిన వెంచర్‌పై కొద్ది నెలలుగా కొనసాగుతున్న వివాదంపై బుధవారం జిల్లాస్థాయి అధికారులు విచారణ చేశారు. వెంచర్ స్థలంలో తమకు కొంత స్థలం పట్టా ఉందని, ఆ స్థలాన్ని కబ్జాచేసి వెంచర్ చేశారని ఇరువురు వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు కోర్టును ఆశ్రయించారు. ఈ విషయమై అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు చండూరు ఆర్‌డీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో జిల్లా సర్వే అధికారి శ్రీనివాస్, డీపీఓ వెంకయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీటీసీపీ జిల్లా అధికారి లక్ష్మీనారాయణలు విచారణ జరిపారు. నివేదిక అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.



వెంచర్ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డికి నివాళి



నల్లగొండ టూటౌన్ : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



నకిరేకల్ : నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, పుచ్చకాయల నర్సిరెడ్డి, బండ శ్రీశైలం, గంజి మురళీధర్, ఎండీ.సలీం, ఊట్కూరు నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, సైదులు, అనురాధ, తుమ్మల పద్మ, పరిపూర్ణచారి, కోట్ల అశోక్‌రెడ్డి, కుంభం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని నకిరేకల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు అంజయ్య, చిన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిర, వంటెపాక కృష్ణ, సాకుంట్ల నర్సింహ, అక్కెనపల్లి సైదులు, పరమేష్, యల్లయ్య, బుచ్చిరాములుగౌడ్, శశికళ, తాజేశ్వర్, బాలస్వామి, ఆదిమల్ల శ్రీను, అంజిరెడ్డి, రుగుమహర్షి, మేడి వెంకటయ్య, జమదగ్ని పాల్గొన్నారు.

చిట్యాల: నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని చిట్యాల మండలం వట్టిమర్తి, వెలిమినేడు గ్రామాల్లో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఏబూషి నర్సింహ రచించిన పాటల సీడీని సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, రచయిత అంబటి వెంకన్న ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, జెల్లెల పెంటయ్య, నాయకులు అర్రూరి శ్రీను, కత్తుల లింగస్వామి, శ్యాంసుందర్, రాజయ్య, సుధాకర్‌రెడ్డి, కుమారస్వామి, నరేష్, మెట్టు నర్సింహ, శంభయ్య పాల్గొన్నారు.

చండూరు : నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని చండూరులో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి ధనుంజయ్, వెంకటేశం, లింగయ్య, స్వామి, వెంకటయ్య, యాదయ్య, నరసింహ, కృష్ణయ్య, భిక్షం, జగన్, చిరంజీవి పాల్గొన్నారు.

కట్టంగూర్ : నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని మండల కేంద్రంలో సీపీఎం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాల రమేష్, చిలుకూరి సైదులు, బక్కయ్య, సుధీర్, యాదయ్య, శ్రీను, నాగయ్య, మల్లేష్, సురేష్ పాల్గొన్నారు.

మునుగోడు: నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని మునుగోడులో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యుడు మిర్యాల భరత్‌కుమార్, వరికుప్పల ముత్యాలు, యసరాని శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, నరేష్ పాల్గొన్నారు.

తిప్పర్తి : నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో బుధవారం సీపీఎం నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, గణేశ్, ఆకిటి లింగయ్య, శశిధర్, మంత్రాల మంగమ్మ పాల్గొన్నారు.

ముందస్తు బడిబాట



బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్ మాట్లాడుతూ మర్రిగూడ గ్రామంలోని విద్యార్థుల నూతన అడ్మిషన్లకు బడిబాట కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, మాస బాలరాజు, సుమనాదేవి, వేదవతి, నీలిమా పాల్గొన్నారు.